చిరువ్యాపారుల ఉపాధిని దెబ్బతీయొద్దు


ముషీరాబాద్‌లో ఫుట్‌పాత్‌లపై ఉన్న డబ్బాలను కూల్చివేయడంతో బాధితులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్: జీవనోపాధి కోసం ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయవద్దని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జీహెచ్ఎంసీ అధికారులను హెచ్చరించారు. ఆదివారం ముషీరాబాద్ వాలీబాల్ గ్రౌండ్ నుంచి ముషీరాబాద్ చౌరస్తా వరకు జీహెచ్ఎంసీ సిబ్బంది ఫుట్‌పాత్‌పై ఉన్న చిరువ్యాపారుల డబ్బాలను కూల్చివేయడంతో బాధితులు ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఘటన స్థలానికి చేరుకొని బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

- ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉపాధి పొందుతున్న చిరువ్యాపారుల పొట్ట కొట్టడం సమంజసం కాదన్నారు. ఉద్యోగాలు లేక వృత్తినే నమ్ముకోని ఉపాధి పొందుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి అండగా నిలవాల్సిన అధికారులు ఫిర్యాదుల పేరుతో కూల్చివేతలు చేపట్టడం సిగ్గుచేటు అన్నారు.
- ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి పేదల ఉపాధిని దెబ్బతీయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ, ముషీరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్, పార్టీ నాయకులు శ్రీధర్‌చారి, సదా, ముచ్చకుర్తి ప్రభాకర్, మోహిన్, ఎయిర్‌టెల్ రాజు, జి.రాజు, అభినందన్‌యాదవ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతుల దహనం

ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో గ్రూప్–1 అభ్యర్థులకు అన్యాయంగా మారిన జీవో నం.29 ప్రతులను దహనం చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసనలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశం, నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి



కాలనీల్లో ఆహ్లాదకర వాతావరణానికి తోడ్పాటునిస్తా


జైస్వాల్ గార్డెన్ కాలనీకి కొత్త ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: కాలనీల్లో మౌళిక వసతులు, ఆహ్లాదకర వాతావరణం పెంపొందించేందుకు తనవంతు తోడ్పాటును అందిస్తానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం అంబర్‌పేట గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌కాలనీ ముఖద్వారాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ.. కాలనీ ఆసోసియేషన్‌లు బలోపేతంగా ఉంటే స్థానిక సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. కాలనీల్లో, బస్తీల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకొస్తే చేయూతనిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చైర్మన్ ఏ.రామగౌడ్, కాలనీలోని ఆలయ కమిటీ చైర్మన్ ప్రసన్నంజనేయులు, కాలనీ ఆసోసియేషన్ ప్రతినిధులు రమేశ్‌గౌడ్, మధుసూదన్‌చారి, ఎన్.స్వామిగౌడ్, వినోద్‌కుమార్, పి.శ్రీహరి చారి, వై.కార్తీక్, గోపాల్, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ మైనార్టీ కమిటీ నాయకుల డిమాండ్


ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నేతలు

ముషీరాబాద్: సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని ప్రసిద్ధిగాంచిన ముత్యాలమ్మ దేవాలయ విగ్రహ ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ మైనార్టీ కమిటీ నాయకులు ఆదివారం ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు సయ్యద్ అహ్మద్ భక్తియార్, మహ్మద్ ఆలీ, ఖదీర్ మాట్లాడుతూ.. కొంత మంది స్వార్థంతో ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దాడులు, విధ్వంసాలకు పాల్పడటం సరికాదన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించాలని కోరారు. మతవిద్వేశాలు రెచ్చగొట్టేలా ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జావిద్‌ఖాన్, మహ్మద్ మోహిన్, సజీమొద్దీన్, రఫీక్, మూసా, హాజీ తదితరులు పాల్గొన్నారు.

జీవో నం.29తో రిజర్వేషన్లను దూరం చేసే కుట్ర

బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాస్‌రావు



ముషీరాబాద్: జీవో నం.29 ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రిజర్వేషన్లను దూరం చేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు ఎంఎస్ శ్రీనివాసరావు ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... వారం రోజులుగా జీవో నం.29 రద్దు చేయాలని.. ఆ జీవో వల్ల రిజర్వేషన్లకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని గ్రూప్–1 విద్యార్థులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికే ఈ గ్రూప్–1 పరీక్షపై 22 కేసులు నమోదై ఉన్నాయన్నారు.

- మరోవైపు రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉందని ఇటువంటి తరుణంలో పరీక్ష నిర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ జీవో 29 వల్ల రిజర్వేషన్ అభ్యర్థులు ఓపెన్ క్యాటగిరిలో సీట్లు సంపాదించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను పిలిపించి మాట్లాడి వారి సందేహాలను తీర్చాల్సిన అవసరం ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సోమవారం నుంచి జరిగే పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని ఎంఎన్ శ్రీనివాస్‌రావు కోరారు.

క్రైస్తవులకు రక్షణ కల్పించడంలో కేంద్రం విఫలం

26న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా

ముషీరాబాద్: మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్స్ అధ్యక్షుడు సీఏ డానియెల్ ఆడమ్స్ డిమాండ్ చేశారు. ఆదివారం రాంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ దాడులను నిరసిస్తూ అక్టోబర్ 26న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి భారీ సంఖ్యలో ఈనెల 22వ తేదీన ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నామని అన్నారు. క్రైస్తవులు భారీ సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. 500 రోజుల నుంచి మణిపూర్‌లో హింస కొనసాగుతోందని క్రైస్తవుల ఆస్తులు, సంస్థలపై వరుస దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మౌనంగా ఉండి క్రైస్తవులకు రక్షణ కల్పించడంలో ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

కుల వివక్షను పూర్తిగా నిర్మూలించాలి


అరుంధతీయ బంధు సేవా మండలి దసరా మిలాప్‌లో పాల్గొన్న కేపీ నర్సింగ్‌రావు తదితరులు

కాచిగూడ: సమసమాజ నిర్మాణం జరగాలంటే కులవివక్షను పూర్తిగా నిర్మూలించాలని అరుంధతీయ బంధు సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నర్సింగరావు అన్నారు. దేశంలో ఉన్న అన్ని గ్రామాలలో కుల వివక్ష లేకుండా చేయాలన్నారు. మండలి 42వ వార్షిక దసరా మిలాప్–2024 వేడుకలు ఆదివారం రాత్రి కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదిగలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తమ మండలిని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు ఆయన ప్రకటించారు. త్వరలోనే ఏపీ రాష్ట్ర నూతన కమిటీని నియమిస్తామని పేర్కొన్నారు. కుల వివక్ష నిర్మూలనతోనే సమసమాజం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల నారాయణ, సెక్రటరీ జనరల్ సత్యేంద్ర కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బి.నర్సింగ్ రావు, ప్రధానకార్యదర్శి పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణం తర్వాతే రోడ్డు నిర్మించాలి


భోలక్‌పూర్ డాక్టర్ సందాని వీధిలో నిరసన తెలుపుతున్న స్థానికులు, కాంగ్రెస్ నేత మసూద్

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్‌లోని డాక్టర్ సందాని వీధిలో 10 సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భోలక్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ మసూద్ పేర్కొన్నారు. డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టకముందే తమ వీధిలో సీసీ రోడ్డు వేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని డాక్టర్ సందాని వీధిలో ఆయన స్థానికులకు మద్దతుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య వల్ల మంచినీటి సరఫరా కలుషితం అవుతుందని ఈ పైపులైన్లను తొలగించక ముందే సందాని వీధిలో సీసీ రోడ్డు వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజాధనం వృథా కాకుండా చూడాలన్నారు. నాయకులు యాకత్ ఆలీ, నలీం, ఇషాక్, చిద్రి, రమేష్, విజయలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

అట్ల తద్ది ప్రత్యేక పూజలు


పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్

నల్లకుంట: అట్ల తద్దిని పురస్కరించుకొని ఆదివారం న్యూనల్లకుంటలోని శ్రీసీతారామాంజనేయ సరస్వతి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఆలయంలో సీరామచంద్ర స్వామి, సరస్వతి మాత, శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిలోక సంచారి నారదుడి సూచనలతో గౌరీదేవి మహా శివుడిని పతిగా పొందేందుకు మొదటి సారి చేసిన విశిష్టమైన వ్రతమే అట్ల తద్ది అని ఆలయ అర్చకుడు జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ జమలాపురం గోపాల్‌రావు, ఇతర కమిటీ సభ్యులు, యువతులు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సంప్రదాయబద్ధంగా దీపాలతోనే దీపావళి జరుపుకోని పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞానకేంద్రం వద్ద హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాణసంచా కాల్చడంతో కాలుష్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, మోహన్‌నాయుడు, రాజమౌళి, సంగీత, లలిత, శ్రీవల్లి, మేఘన, శ్వేత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు


ప్రొ. పురుషోత్తంకు శుభాకాంక్షలు తెలుపుతున్న సుల్తాన్ యాదగిరి

కాచిగూడ: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్య, వైద్యాన్ని గాలికి వదిలేశారని సీనియర్ కాంగ్రెస్ నేత సుల్తాన్ యాదగిరి అన్నారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన ప్రొ. ఇటిక్యాల పురుషోత్తంను ఆదివారం శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎస్.యాదగిరి, సుజి, డి.వెంకట లక్ష్మీ, సునీత, వి.అరుణ, కమల, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం


ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: శ్రీ ఎల్లమ్మ దేవాయలం 15వ వార్షికోత్సవాలు ఆదివారం కాచిగూడ ఆర్టీసీ క్వార్టర్స్‌లోని ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ నేమదాది సత్యేందర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కన్నె రమేష్‌యాదవ్, కేసరి నర్సింగ్‌యాదవ్, ఎస్.రవియాదవ్, జి.శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర భీష్మదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దళిత సాధికారత సాధ్యం

ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్‌సింగ్ హారియా


లాల్‌సింగ్ హారియాకు స్వాగతం పలుకుతున్న మీసాల విఠల్‌రావు, కొండేటి శ్రీధర్

కవాడిగూడ: దళితుల సమగ్ర అభివృద్ధి సాధికారత బీజేపీతోనే సాధ్యమని బీజేపీ ఎస్సీమోర్చా జాతీయ అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే లాల్‌సింగ్ హారియా అన్నారు. ఆదివారం దళిత వాడల్లో బీజేపీ సభ్యత్వ నామోదు కార్యక్రమాన్ని ప్రారంభించడానికి నగరానికి వచ్చిన ఆయనను తెలంగాణ ఎస్సీ మోర్చా ఆఫీసు సబ్‌ఇన్‌చార్జి మీసాల విఠల్ రావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కాంతికిరణ్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 10న కార్తీక సమారాధన

నల్లకుంట: అఖిల బ్రాహ్మణ సమాజాభివృద్ధి సంస్థ(ఏబీసీడీసీ), విద్యా వికాస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన క్రోధి నామ సంవత్సర కార్తీక సమారాధన నిర్వహించనున్నట్లు ఏబీసీడీసీ అధ్యక్షుడు టి. విశ్వనాథం తెలిపారు. న్యూ నల్లకుంటలోని కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ హాల్‌లో ఉదయం 6.30 గంటలకు సమారాధన కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆదివారం నల్లకుంటలో విద్యా వికాస్ ట్రస్ట్ కార్యదర్శి కేవీఆర్‌కే. సుబ్రహ్మణ్యం ఏబీసీడీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు పీఎస్.మూర్తి తదితరులతో కలిసి విశ్వనాథం కార్తీక సమారాధన వివరాలను వెల్లడించారు.

- ఆ రోజు ఉదయం 6. 30 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషకంతో కార్తీక సమారాధన ప్రారంభం అవుతుందని తెలిపారు.
- 8గంటలకు సత్యనారాయణ స్వామి వ్రతం, తులసి, ధాత్రీ(ఉసిరి) సహిత లక్ష్మీనారాయణ పూజ, దీపారాధన ఉంటుందని చెప్పారు. అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన, మంగళ గౌరీపూజ, లలితా, విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ ఉంటుందని తెలిపారు.
- 10గంటలకు ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థులకు(ఎంపిక చేసిన) ఉపకార వేతనాలు పంపిణీ చేస్తామన్నారు. మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధన (సహ పంక్తి భోజనాలు) ఉంటుందని చెప్పారు. ఇతర వివరాలకు ఫోన్ నం.93906 46539, 91004 14469, 98661 54760లో సంప్రదించాలని వారు కోరారు. సమావేశంలో ఏబీసీడీసీ సంయుక్త కార్యదర్శులు జి. వినోద్ కుమార్, హరిప్రసాద్, జి. ఉషాసుందరి పాల్గొన్నారు.

అలరించిన సినీసంగీత విభావరి

చిక్కడపల్లి: కళాంజలి కళాపరిషత్ సాంస్కృతిక సేవా సంస్థ ఒంగోలు ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయ గానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. ఈ సందర్భంగా గాయకులు ఏకగళ, యుగళ గీతాలను శ్రవణానందంగా ఆలపించారు. ఈ సందర్భంగా గాయకులను నిర్వాహకులు సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు ఆర్.వేణుమాస్టర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో దుర్గాప్రసాద్, లక్ష్మణ్‌కుమార్, భాను హెచ్‌వీఎస్ రామలక్ష్మి, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

చిక్కడపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని 'అసోసియేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్' ప్రతినిధులు కోరారు. ఆదివారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సంఘం సమావేశం జరిగింది. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిబాబు మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వీలైనంత త్వరగా చెల్లించాలన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన క్రమం తప్పకుండా పెన్షన్ ఇవ్వాలన్నారు.

మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలి

కాచిగూడ: మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ప్రకాష్ పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య అధ్యక్షతన ఆదివారం బర్కత్‌పురలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయాలకతీతంగా మున్నూరుకాపులు సంఘటితం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం అనుబంధ సంఘాలకు అధ్యక్షులను ఆయన ప్రకటించి వారికి నియామక పత్రాలను అందజేశారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా తాడెం రంజితాకృష్ణమూర్తి, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా సాయిని రవికుమార్‌పటేల్, యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీరాంమధుకర్‌పటేల్, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా రత్నాకర్ పటేల్, సీనియర్ సిటిజన్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పెద్ది పెంటయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా రాజులను నియమించారు. మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు చల్లా హరిశంకర్, ఆర్‌వీ మహేందర్‌కుమార్, బాలక్రిష్ణ, దేశెట్టి శివతో పాటు 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బతుకమ్మ లక్కీ డ్రా విజేతలకు బహుమతులు

ముషీరాబాద్: నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయల పరిరక్షణకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చిన మహిళలకు ఇచ్చిన లక్కీ కూపన్ డ్రా కార్యక్రమం ఆదివారం రాంనగర్ మీసేవా కేంద్రం వద్ద జరిగింది. ముఖ్య అతిథిగా ముఠా గోపాల్ హజరై లక్కీ డ్రా తీశారు. మొదటి బహుమతి పట్టు చీరను సృజన, ద్వితీయ బహుమతి ఫ్యాన్సీ చీరను ఆర్.స్వప్న, తృతీయ బహుమతి ఐశ్వర్య, కన్సోలేషన్ బహుమతులను మరో 20 మంది గెలుచుకోగా.. వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా బతుకమ్మ ఆడిన మహిళలను ప్రోత్సహిస్తూ.. బహుమతులను అందజేయడం మంచి పరిణామం అన్నారు. దాతలు శ్రీనివాస యాదగిరి, గోపి, రామారావు, అంబికశివ, బాలకృష్ణ, శ్రావణ్, విజయ్‌కుమార్‌లను ఆయన అభినందించారు. బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ, నేత శ్రీనివాస్, కొండపల్లి మాధవ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, సయ్యద్ అస్లాం, సాయిప్రసన్న, ముచ్చకుర్తి ప్రభాకర్, బీజేపీ నేతలు ఆర్.నరేష్, జగదీష్, కాంగ్రెస్ నేతలు కరణం సురేష్, విజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.